క్లుప్తంగా

మణిపూర్ సీఎంను తొలగించాలి

భద్రాచలంఅర్బన్: మణిపూర్ అల్లర్లకు అక్కడి ముఖ్యమంత్రిని బాధ్యుడిగా చేస్తూ బర్తరఫ్ చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. తక్షణమే మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని కోరుతూ సీపీఎం 11వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో అశోక్ నగర్ కొత్త కాలనీలో శుక్రవారం మహిళలు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడారు. సుశీల, హైమావతి, జానకమ్మ, కన్నమ్మ, సాంబ, సరోజినీ, రమణ, కళావతి, అనంత, స్వాతి, చాట్ల శ్రీనివాస్ మునీశ్వరరావు పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్‌తో ఉపయోగం

దుమ్ముగూడెం: నాట్లు వేసే పద్ధతితో పోలిస్తే డ్రమ్ సీడర్ వినియోగించడం వల్ల ఖర్చు తక్కువ ఉంటుందని ఏఈఓ బాలాజీ రైతులకు సూచించారు. శుక్రవారం లక్ష్మీనగరం గ్రామంలో ఐటీసీ మాస్క్ సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ సంస్థ వారి సూచనలతో రైతులు మద్దుకూరి వేణు 5ఎకరాలు, జానీపాషా 5ఎకరాలలో డ్రమ్ సీడర్‌ని ఉపయోగించి వరి విత్తడం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడారు. సంస్థ పీఓ ప్రవీణ్, దుమ్ముగూడెం మండల సీఓ.తిరుపతిరావు, మద్దుకూరి సంకీర్తి, కణితి రాముడు, జాని పాషా, తెల్లం హరి, మద్దుకూరి బాబీ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

గుండాల: సంవత్సరం కాలం పాటు ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన నాగదివ్య అశ్వాపురం మండలానికి బదిలీ అవగా..ఆమెకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు శుక్రవారం సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముక్తి సత్యం మాట్లాడుతూ.. ఆమె సేవలను కొనియాడారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో ఆమెను సన్మానించారు. సాయనపల్లి పల్లి ఎంపీటీసీ కల్తి కృష్ణారావు, నూతన తహసీల్దార్ రంగా, ఎస్సై రాజశేఖర్, రేంజర్ మురళి, ఎంపీఓ వలీ, వైద్యాధికారి మనీష్‌రెడ్డి, డీటీ రజనీ, డీఆర్‌ఓ బాలాజీ, కార్యదర్శి శ్రీనివాస్, రాంమోహన్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోండి

మణుగూరురూరల్: సీజనల్ వ్యాధులపై సింగరేణియులు, వారి కుటుంబ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి ఏరియా ఆస్పత్రి వైద్యుడు శేషగిరిరావు సూచించారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆదేశాల మేరకు శుక్రవారం మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2 గని ప్రాంగణంలో కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషగిరిరావు మాట్లాడుతూ.. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఓసీ-2 రక్షణ అధికారి లింగబాబు, గని అధికారులు, సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

హెల్మెట్‌పై అవగాహన

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని సింగరేణి ప్రధాన చెక్‌పోస్ట్ వద్ద ఏరియా రక్షణ అధికారి జె.వెంకటరమణ ద్విచక్రవాహన దారులైన కార్మికులకు నో హెల్మెట్-నో ఎంట్రీలో భాగంగా హెల్మెట్ ఆవశ్యకతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

చొరవ చూపాలి

మణుగూరురూరల్: సింగరేణి ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్యను మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్లు కోరారు. ఈ మేరకు శుక్రవారం వాసిరెడ్డి సీతారామయ్య, రాష్ట్ర నేత శేషయ్యకు వారు సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆపరేటర్లు నాసర్‌పాషా, శ్రీనివాసరావు, ప్రేమ్‌కుమార్, శంకర్, జానకిప్రసాద్, రవీందర్, ఈశ్వర్, రమేష్, రాజశేఖర్, తిరుపతి పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

గుండాల: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 12వ తేదీన జిల్లా కేంద్రంలో చేపట్టే ధర్నా, ర్యాలీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని యూఎస్‌పీసీ నాయకుడు జోగ రాంబాబు కోరారు. ఆళ్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ ట్రెనింగ్‌లో శుక్రవారం ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ర్యాలీ, ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శానిటేషన్ వర్కర్ల వినతి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్‌లోని శానిటేషన్ వర్కర్లు తమ సమస్యలపై భద్రాచలం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా హాస్పటల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రమా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి మాట్లాడారు. హాస్పటల్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, పూర్తిస్థాయి వేతనం అకౌంట్లో అందించాలని డిమాండ్ చేశారు. సంఘం పట్టణ కోకన్వీనర్ మర్లపాటి రేణుక, జిల్లా కమిటీ సభ్యుడు నకిరె కంటి నాగరాజు, టౌన్ నాయకులు లక్ష్మీకాంత్, వర్కర్లు పాల్గొన్నారు.

మా దారి.. రహదారి!

- రోడ్లే పశువుల అడ్డా..
- అదే 'బాట'లో కుక్కలు, పందులు
- ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు
- అధికారులు స్పందించాలని విజ్ఞప్తి



భద్రాచలం-కూనవరం రోడ్డులోని ప్రధాన రహదారిపై తిష్టవేసిన పశువులు

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని పలువీధుల్లో పశువులు ఇష్టారాజ్యంగా సంచరిస్తుండటంతో వాహనదారులు తరచూ అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. భద్రాచలంలో ఆవుల యజమానులు రెండుపూటలా పాలు సేకరించి, రోడ్లపైనే వాటిని వదిలేస్తున్నారు. దీంతో పశువులు ఆహారం కోసం రోడ్లపై హల్‌చల్ చేస్తున్నాయి. రోడ్డుపై వ్యాపారం చేసుకునే వారి దుకాణాల్లో ప్రవేశించి, అక్కడి పండ్లు, ఇతర పదార్థాలను ధ్వంసం చేస్తున్నాయి. దీంతో వ్యాపారులు తమకు నష్టం కలిగిస్తున్నాయని మూగ జీవాలను సైతం కొట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గతంలో రహదారులపై సంచరిస్తున్న ఆవులకు సంబంధించిన యజమానులకు జరిమానాలు విధిస్తామని పలుమార్లు పంచాయతీ అధికారులు హెచ్చరించారు. అయితే అది పూర్తిస్థాయిలో ఆచరణలోకి రాకపోవడంతో పశువుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా రహదారులపై అడ్డంగా నిద్రపోవడం, పరుగులు తీయడం వంటి వాటి వల్ల వాహనదారులు బెంబేలెత్తి పోతున్నారు. పట్టణంలో అధికంగా అంబేద్కర్ సెంటర్, పాత మార్కెట్, చర్ల రోడ్డు, రామాలయం వీధుల్లోని పరిసరాల్లో ఆవుల సంచారం అధికంగా ఉందని ప్రయాణికులు, వాహనదారులు వాపోతున్నారు.

కుక్కలు, పందులు..

భద్రాచలంలోని పలు ప్రధాన వీధుల్లో శునకాలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. వీధుల్లో అధిక సంఖ్యలో తిరుగులు తీస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనదారులను వెంబడిస్తుండటంతో తప్పించుకునే ప్రయత్నంలో ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధానంగా అంబేద్కర్ సెంటర్ వద్ద, రామాలయం వీధిల్లో, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో తిరిగాలంటేనే భయపడుతున్నారు. అదేవిధంగా గతంలో వీధులకు శివారు ప్రాంతాల్లో సంచరించే పందులు సైతం ప్రస్తుతం వీధి మధ్యలో తిరుగుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. వర్షాల సమయంలో నీరు నిల్వ ఉండే ప్రదేశంలో గుంపులుగా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పదుల పెంపంకందార్లు వాటిని గ్రామాలకు దూరంగా ఉంచేవారని, ఇటీవల ఆవులు, కుక్కల తరహాలో రోడ్లపైనే వదిలేస్తుండటంతో.. అవి పరుగులు పెడుతూ ప్రమాదాలకు హేతువులుగా మారుతున్నాయన్నారు. దీనిపై పంచాయతీ, పోలీసు అధికారులు సంయుక్తంగా దృష్టి సారించి, సంబంధిత యజమానులతో సమావేశం నిర్వహించడంతో పాటు పశువులు రహదారులపైకి రాకుండా వారితో మాట్లాడి, చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మళ్లీ మళ్లీ వస్తున్నాయి..



నిత్యం రోడ్లపైన పశువుల సంచారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి పగలు తేడా లేకుండా రోడ్లపైనే తిరుగుతున్నాయి. వాటి వల్ల ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. కొన్నిసార్లు వాహనాలు అదుపుతప్పి వాహనదారులు కింద పడుతున్నారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

– పరిమి శ్రీనివాసరావు, వాహనదారుడు, భద్రాచలం

చర్యలు తప్పవు..



ఈ సమస్యపై ఇది వరకే చర్యలు చేపట్టాం. చాలా వరకు రోడ్లపై తిరుగుతున్న జీవాలకు సంబంధించిన యజమానులకు సమాచారాన్ని అందించాం. ప్రమాదం జరిగితే కఠిన చర్యలు తప్పవని ఇప్పటికే హెచ్చరించాం. అయినప్పటికీ వారిలో మార్పు రావడం లేదు. ఇప్పటికైనా జీవాల యజమానులు స్పందిస్తే మేలు.

– మిక్కినేని వెంకటేశ్వర్లు, భద్రాచలం గ్రామ పంచాయతీ ఈఓ

భద్రాచలంలో ఫ్రైడే- డ్రైడే



శుభాష్‌నగర్ కాలనీలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

భద్రాచలంఅర్బన్: పట్టణంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాచలం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజ్‌కుమార్ అన్నారు. జిల్లా వైద్యాధికారి శిరీష ఆదేశాల మేరకు శుక్రవారం వైద్య సిబ్బంది నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతి ఒక్కరి ఇంటి పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు, మురికి నీరు లేకుండా జాగ్రత్తగా తీసుకోవాలని ఆయన అన్నారు. చెత్తాచెదారాలు రోడ్డుపైన వేయకుండా ఊరికి దూరంగా తీసుకెళ్లి వేయాలని, ప్రజలు కూడా సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో శంకరమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ దుర్గాభవానీ, హెల్త్ అసిస్టెంట్ అశోక్‌కుమార్, ఆశా వర్కర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు వితరణ

అశ్వారావుపేట: మండల పరిధిలోని గుర్రాచెరువు గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు, సామాగ్రి దహనమై సర్వం కోల్పోయిన కుటుంబానికి శుక్రవారం పలువురు సహాయం చేశారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు, రూ.4వేలు ఆర్థిక సాయం చేశారు. గుర్రాలచెరువు గ్రామానికి చెందిన సంకురాత్రి సతీష్ సామాజిక మాధ్యమాల్లో కోరగా ఆయనకు అశ్వారావుపేటకు చెందిన పలువురు ఫోన్‌పే ద్వారా రూ.25400, బియ్యం వంటపాత్రలు అందజేశారు. కార్యక్రమాల్లో జనసేన నాయకులు ఇస్లావత్ వినోద్ కుమార్, డేగల రామచంద్రప్రసాద్, చారుగండ్ల వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని పైడిగూడెం గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన గడ్డం జోగయ్య కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు రూ.3వేలు ఆర్థికసాయం అందజేశారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వివరాలు తెలుసుకుని ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వ సాయం అందేలా అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మాజీ సర్పంచ్‌లు కంగాల వెంకటేష్, కణితి సమ్మయ్య దొర, గడ్డం కృష్ణ, కంగాల నాగరాజు, పాయం వెంకటేశ్వర్లు, సాయి, రాజ్ కుమార్, తిరుపతిరావు పాల్గొన్నారు.

యూనిఫాం పంపిణీ

చంద్రుగొండ: నామా ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆటోడ్రైవర్లకు యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాచినేని రవి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దార వెంకటేశ్వరరావు, ఎస్సీ రసూల్, ఎన్.వెంకటనారాయణ, సూరా వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, భూపతి శ్రీనివాసరావు, ఆటోయూనియన్ నాయకులు యండి.జహీర్‌హుసేన్, ఇనుముల పిచ్చయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంబురాలు

భద్రాచలం: కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీపై సూరత్ హైకోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీం కోర్టు స్టే విధించడంపై ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం సంబురాలు జరుపుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్, జయరాజు, సరెళ్ళ వెంకటేష్, చింతిరెల సుధీర్, ప్రదీప్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మమే గెలుస్తుంది..

చర్ల: అధర్మంపై ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందనడానికి రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీం కోర్టు స్టే విధించడమే నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఎల్‌డీఎం కోఆర్డినేటర్, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాదరావు అన్నారు. శుక్రవారం చర్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడు మృతి

మణుగూరురూరల్: మండల పరిధిలోని చిక్కుడుగుంట గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు మునిగల మల్లయ్య(95) శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, ఎంపీటీసీ రామారావు, నాయకులు దుర్గ్యాల సుధాకర్, అక్కి నరసింహరావులు మృతుడి నివాసానికి వెళ్లి పూలమాలతో ఘనంగా నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విహార యాత్రలకు ఆర్టీసీ బస్సులు

భద్రాచలంటౌన్: భద్రాచలం ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ బి.రామారావు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. వీకెండ్‌లో విద్యార్థుల విజ్ఞాన, విహార, దైవ దర్శన యాత్రలకు ఆర్టీసీ బస్సులను అద్దెకు పంపిస్తామని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ సరిహద్దులలోని జలపాతాలను తిలకించేందుకు బృందంగా వెళ్లేవారికి భద్రాచలం డిపో నుంచి తక్కువ ధరకే బస్సులను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

వాహన తనిఖీలు

అశ్వాపురం: మండల పరిధిలోని చింతిర్యాల క్రాస్ రోడ్డులో శుక్రవారం ఎస్సై తిరుపతిరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్నీ తనిఖీ చేసి ధ్రువపత్రాలు పరిశీలించారు.

కలగానే సొంతిళ్లు

భద్రాచలంటౌన్: తెలంగాణ రాష్ట్రంలో పేదవాడి సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతోందని మహాజన మహిళా సమైక్య భద్రాచలం డివిజన్ కోఆర్డినేటర్ మేకల లత ఆరోపించారు. పట్టణంలోని భగావాన్‌దాస్ కాలనీలో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆమె మాట్లాడారు. పేదలకు డబుల్ బెడ్రూమ్‌ల నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం జాప్యం చేస్తోందని విస్మయం వ్యక్తం చేశారు. సమావేశంలో తెల్లం సమ్మక్క, లత, నిర్మలమ్మ, పార్వతి, రహీమా రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణం పూర్తి చేయాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని భగవాన్‌దాస్ కాలనీలో నిర్మిస్తున్న అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరగతిన పూర్తి చేయాలని మాజీ ఎంపీటీసీ చెగొండి శ్రీనివాసరావు కోరారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఆయన శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. నిర్మాణ పనులు ప్రారంభమై రెండేళ్లవుతున్న పనుల్లో పురోగతి లేదన్నారు. కార్యక్రమంలో రాము, రాజు, సూరిబాబు, రమేష్, కృష్ణార్జునరావు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం

దమ్మపేట: పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ.. మండల తహసీల్దార్ ముజాహిద్‌కు టీడీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం నూతన తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలసిన టీడీపీ నాయకులు.. మండలంలోని కొన్ని సర్వే నెంబర్లలోని వ్యవసాయ భూములకు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వలేదని వివరించారు. కట్రం స్వామిదొర, వలీపాషా, నార్లపాటి శ్రీనివాసరావు, గడ్డిపాటి సత్యం, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మొక్కలు

అశ్వారావుపేట: అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దూపకుంట్ల దుర్గారావు ఆధ్వర్యంలో వన్ మల్టిపుల్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం స్థానిక జవహర్ విద్యాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు ఇనుగంటి ప్రవీణ్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు ప్రకాశరావు, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

దమ్మపేట: సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల చిత్రపటాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాలాభిషేకం నిర్వహించారు. సీఎం కేసీఆర్ లక్ష రూపాయల లోపు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు దారా యుగంధర్, దారా మల్లికార్జునరావు, అంకత మహేశ్వరరావు, యార్లగడ్డ బాబు, బుడే, అబ్దుల్ జిన్నా, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: తెలంగాణా ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలపరిధిలోని పాగళ్లపల్లిలో సంబరాలు చేశారు. స్థానిక రైతువేదిక వద్ద బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, ఉద్యమ నాయకుడు పాలకుర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పూరేటి నర్సింహారావు, జలగం సుభాష్, లీలా శ్రీను, రవ్వా నరేశ్, తూముల కృష్ణారావు, రాయల హరి తదితరులు పాల్గొన్నారు.



దమ్మపేట: కేసీఆర్, మెచ్చా చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న జెడ్పీటీసీ, నాయకులు

పనులను పరిశీలించిన అధికారులు

శానిటేషన్ పనులు..

మణుగూరురూరల్: మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయతీ, విప్పలసింగారం గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను డీఎల్‌పీఓ పవన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించి ఫాగింగ్ చేయించాలని సూచించారు. కార్యక్రమంలో సమితిసింగారం సర్పంచ్ బచ్చల భారతి, విప్పలసింగారం సర్పంచ్ పాల్వంచ ఈశ్వరమ్మ, పంచాయితీ కార్యదర్శులు, పంచాయితీల కార్మికులు పాల్గొన్నారు.



మణుగూరురూరల్: పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ పవన్

తొలిమెట్టు..

దమ్మపేట: తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా రిసోర్స్ పర్సన్ శ్రీనివాసరావు పర్యవేక్షించి, పలు సూచనలు చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో తొలిమెట్టులో భాగంగా ఉపాధ్యాయులకు గణితంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన డీఆర్‌పీ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కీసర లక్ష్మి, నోడల్ అధికారి జగపతి, శిక్షకులు రాము, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

భద్రాచలంఅర్బన్: పుట్టిన అరగంటలో శిశువుకు తల్లిపాలు పట్టించాలని భద్రాచలం అంగన్‌వాడీ సూపర్వైజర్ మాణిక్యమ్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఈశ్వరమ్మ గుట్ట అంగన్‌వాడీ పరిధిలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఇంటింటికీ వెళ్లి తల్లిపాలపై గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపరవైజర్ మాణిక్యమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, తారామణి పాల్గొన్నారు.

మణుగూరురూరల్: ఐసీడీఎస్ మణుగూరు ప్రాజెక్ట్ పరిధిలోని రామానుజవరం సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించగా.. అంగన్‌వాడీ చిన్నారులతో తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీహెచ్‌సీ డాక్టర్ దుర్గా నరేష్ మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, గర్భిణులు, ఆశా వర్కర్లు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని సీతాయిగూడెం జీపీలోని కొమ్ముగూడెంలో శుక్రవారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్ జగన్నాథపురం సూపర్‌వైజర్ నాగమణి మాట్లాడారు. ఆశా కార్యకర్త జయ, అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, నాగేశ్వరి, బాలమణి, వాణి, తిరుపతమ్మ, సత్యావతి తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పలు సెక్టార్ల పరిధిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లోని గృహ సందర్శనలు చేసి గర్భిణులకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతాలు చేసి, వాయనాలను అందించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమరం బాబురావు, సూపర్‌వైజర్లు వరలక్ష్మి, సౌజన్య, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీకుమారి, వెంకాయమ్మ పాల్గొన్నారు.

అసెంబ్లీ ముట్టడికి కట్టడి



ములకలపల్లి: అరెస్ట్ అయిన రెండో ఏఎన్‌ఎంలు, మాట్లాడుతున్న నటిరా ప్రసాద్

దమ్మపేట: మండల పరిధిలోని సెకండ్ ఏఎన్ఎంలను పోలీసులు ముందస్తుగా శుక్రవారం అరెస్టు చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్లకుండా ముందస్తుగా అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అరెస్టైన వారిలో కుమారి, వెంకటలక్ష్మి ఉన్నారు.

అశ్వారావుపేటరూరల్: అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్తున్న సెకండ్ ఏఎన్ఎంలను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. నలుగురు సెకండ్ ఏఎన్ఎంలను అరెస్ట్ చేసి, అనంతరం సొంతపూచికత్తుపై విడుదల చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

ములకలపల్లి: సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని కోరుతూ చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామునుండే సంఘ బాధ్యులను ముందస్తు అరెస్ట్ చేసి, స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్‌తోపాటు పలువురు సెంకండ్ ఏఎన్ఎంలను అరెస్ట్ చేశారు.

దుమ్ముగూడెం: తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న రెండో ఏఎన్‌యంలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా రెండో ఏఎన్‌యంలు జె.పద్మ, ఎస్.పూర్ణ, తిరుపతమ్మ, సారికలు మాట్లాడారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు

అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి తహసీల్దార్‌గా జగదీశ్వర్‌ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా వైరాలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న జగదీశ్వర్ ప్రసాద్.. ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ తహసీల్దార్‌గా ఇప్పటి వరకు విధులు నిర్వహించిన భద్రకాళి మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలానికి బదిలిపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన జగదీశ్వర్ ప్రసాద్‌కు స్థానిక ప్రజాప్రనిధులు, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

గుండాల: ప్రస్తుత తహసీల్దార్ నాగదివ్య బదిలీపై అశ్వాపురం మండలం వెళ్లగా ఆమె స్థానంలో ఖమ్మం నుంచి వచ్చిన హెచ్.రంగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

మణుగూరురూరల్: మణుగూరు మండల నూతన తహసీల్దార్‌గా తూమటి శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తహసీల్దార్‌గా పని చేసిన కె.నాగరాజు బదిలీ కాగా.. ఆయన స్థానంలో తహసీల్దార్ శ్రీనివాస్ బదిలీ వచ్చి బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టౌన్ ఎస్సైగా..

భద్రాచలంఅర్బన్: భద్రాచలం టౌన్ ఎస్సైగా బదిలీపై వచ్చిన గొల్లపల్లి విజయలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందించారు. విజయలక్ష్మి గతంలో చంద్రుగొండ ఎస్సైగా బాధ్యతలు చేపట్టి సాధారణ బదిలీల్లో భద్రాచలం ఎస్సైగా వచ్చారు.

ఉచిత వైద్య శిబిరాలు

చర్ల: మండలంలోని కొయ్యూరు, సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యశాలల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించారు. కొయ్యూరు వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ నేతృత్వంలో లక్ష్మీకాలనీలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు గ్రామంలోని అన్ని వీధుల్లో తిరిగి పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ దివ్యనయన నేతృత్వంలో గోదావరి ముంపు ప్రభావిత గ్రామాల్లో శిబిరాలను ఏర్పాటు చేసి ఇంటింటికీ తిరిగి సూచనలు చేశారు. కార్యక్రమాల్లో డీపీఎంఓలు ముత్యాలరావు, సత్యనారాయణ, జేపీఎస్ రవికుమార్, హెల్త్ సూపర్‌వైజర్ ప్రసాద్, అమ్మాజీ, హెల్త్ అసిస్టెంట్స్ రాజ్యలక్ష్మి, సుబ్బారావు ఆశా కార్యకర్తలు పద్మావతి, దేవయాని, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

వాగు దాటి వైద్యం

కరకగూడెం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చిరుమళ్ల-కరకగూడెం గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి ఇరువైపుల కోతకు గురవ్వడంతో బ్రిడ్జి పైనుండి పూర్తి స్థాయిలో రాకపోకలు బంద్ అయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం కరకగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి కారం మధు ఓ మోస్తారుగా ప్రవహిస్తున్న పెద వాగు దాటి చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఆయన మాదిరిగానే ఆయుర్వేద వైద్యాధికారి సీహెచ్ కుమారస్వామి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి ఆయుష్ మందులను రోగులకు అందజేశారు. అంతేకాకుండ వెటర్నరీ సబ్‌ఆర్డినేటర్ సోందు మియా వారి మాదిరిగానే వాగు దాటి సుమారు 8 గ్రామాల్లో ముమ్మరంగా పర్యటించారు. పశువులకు గొంతు, జబ్బ వాపు వ్యాధి నివారణకు టీకాలను వేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాయం నర్సింహారావు, పాఠశాల హెచ్ఎం జగన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కరకగూడెం: వాగు దాటుతున్న వైద్యాధికారి కారం మధు, సిబ్బంది

ఆయుర్వేద వైద్య శిబిరం

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని శుభాష్‌నగర్ కాలనీలో శుక్రవారం ఏరియా ఆస్పత్రి ఆయుర్వేదిక్ వైద్యుడు సుధాకర్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు 70 మందికి పరీక్షలు అందించడంతో పాటు అవసరమైన బీపీ, షుగర్ వంటి అన్ని పరీక్షలు ఉచితంగా చేశామని సుధాకర్ తెలిపారు. ప్రజారోగ్యం దృష్ట్యా ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి మంచి స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏస్పీఎస్ విజయ్ కుమార్, ఆశా వర్కర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.